## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



శింగనమల, ఏప్రిల్ 1 (అనంత ప్రభ )

సింగనమలలో పింఛన్ల పంపిణీ సింగనమల మండల కేంద్రం లో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత మాజీ కార్యదర్శి మాసులు చంద్రమోహన్ పాల్గొన్నారు

సమాజంలోని బలహీన వర్గాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో దివంగత నేత శ్రీ ఎన్టీఆర్ స్ఫూర్తితో ప్రారంభించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పథకం ద్వారా వృద్ధులు, వికలాంగులు, విధవులు, ఒంటరి మహిళలు తదితరులకు ప్రభుత్వం నెలనెలా పెన్షన్లు అందిస్తోంది. ఈ పథకం పేద కుటుంబాలకు కనీస జీవన భద్రతను కల్పిస్తూ, వారి దైనందిన అవసరాలకు ముఖ్యమైన సహాయంగా నిలుస్తోందని మాసూలు చంద్రమోహన్ అన్నారు, ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గోపాల్, తాతయ్య నారాయణస్వామి, మాసూల్ ప్రకాష్ అంకన్న సచివాలయ సిబ్బంది భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఇంటికి పెన్సషన్ పండుగ



అనంతపురం, ఏప్రిల్ 1 (అనంత ప్రభ )

అనంతపురం అర్బన్ శాసనసభ్యులు మా ప్రియతమ నేత శ్రీ దగ్గుపాటి ప్రసాద్ అన్న ఆదేశాలనుసారం 3.వ. డివిజన్లో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది ఉదయం 6:30 నుంచి ఇంటింటి దగ్గరికి వెళ్లి మూడో డివిజన్ అంత యూనిట్ ఇంచార్జ్ కందుకూరి నాగరాజు ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా 10.వ. క్లస్టర్ ఇంచార్జ్ కాయగూరల శ్రీధర్ రాయల్ గారుడివిజన్ ఇంచార్జ్ కందుకూరి రాధా. బి సువర్ణ టి విజయలక్ష్మి కే మురళి ఎస్ గోపాల్ బూత్ కన్వీనర్లు కే. ఎస్. ఎస్.సభ్యులు అంతా పాల్గొని పండుగ వాతావరణం లో పెన్షన్లు పంచడం జరిగింది సచివాలయ సిబ్బందికి మున్సిపాలిటీ వారికి ధన్యవాదాలు తెలిపినాము

## అమరావతి బిల్లు ఆమోదంపై హర్షం వ్యక్తం చేసిన జి ఆర్ నాయుడు



యాడికి,ఏప్రిల్ 1(అనంత ప్రభ )

అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాజధానిగా చట్టబద్ధం చేసే బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందడం ప్రతి ఆంధ్రుడి హృదయాన్ని గర్వంతో నింపిందని యాడికి టీడీపీ మాజీ మండల కన్వీనర్ గొర్తి రుద్రమనాయుడు అన్నారు.

అమరావతికి న్యాయం కోసం పోరాడిన రైతుల త్యాగం, కోట్లాది ఆంధ్రుల ఆశలు బుధవారం పార్లమెంట్‌లో సార్థకత పొందాయని ఆయన పేర్కొన్నారు. పలు పార్టీల ఎంపీలు ఈ బిల్లుకు మద్దతు తెలపడం ఐదుకోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజల అభిలాషకు ప్రతిబింబమన్నారు. ఈ చారిత్రాత్మక నిర్ణయానికి సహకరించిన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అమరావతి రాజధానిపై అహర్నిశలు కృషి చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృఢ సంకల్పమే ఈ విజయానికి మూలమని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ బిల్లును ముందుకు తీసుకెళ్లడంలో కీలకపాత్ర పోషించారని, వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో 300 మంది ఆడబిడ్డలకుజాకెట్లు పంపిణీ

గనమల, ఏప్రిల్ 1 (అనంత ప్రభ )

శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో సింగనమల ముస్లిం సోదరులు డీలరు.మసూద్ వలి ఆధ్వర్యంలో దాదాపుగా 300 మందికి జాకెట్ పంపిణీ చేశారు గ్రామ ప్రజలకు అక్కాచెల్లెళ్లకు అమ్మలకు ఆడబిడ్డలకు జాకెట్లు పంపిణీ చేశారు

శింగనమల మండల కేంద్రంలోని రామాలయం యందు నిన్నటి రోజున ఏర్పాటు చేసిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొన్నారు. సీతారాముల స్వామివారి కి పట్టువస్త్రాలు, పూసల తలంబ్రాలు ను నియోజకవర్గ టీడీపీ నాయకులు,బండారు లీలావతి తో కలిసి



ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ సమర్పించారు.

నియోజకవర్గ పరిధిలో ప్రజల కు సుఖ సంతోషాలు ఉండాలని, వర్షాలు కురిసి పుష్కలంగా పంటలు పండి, ధనధాన్యరాశు లు తో రైతులు ఆనందంగా వుండాలని సీతారాముల ను ప్రార్థించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో సింగనమల ఎంపిటిఓ భాస్కర్ రాయల్

## ఆర్. డి. టీ సంస్థ యఫ్. సి. ఆర్. ఏ రెన్యువల్ చేయడం హర్షనీయం.... ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్రకమిటీ ....

అనంతపురం, ఏప్రిల్ 1 (అనంత ప్రభ )

అనంతపురం.అనంతపురం జిల్లా పేద ప్రజల గుండె చప్పుడు అయిన

ఆర్. డి. టీ.సంస్థ యఫ్. సి. ఆర్. ఏ.రెన్యువల్ మంజూరు అయినా సందర్భంగా

ఆర్. డి. టీ.సంస్థ ప్రోగ్రాం డైరెక్టర్ " శ్రీ మంచోఫెర్రర్, శ్రీమతి విశాలా ఫెర్రర్ గారిని"ఏపీ .మరిప్స్ రాష్ట్ర కమిటీ తరపున అభినందనలు తెలియజేస్తూ, శాలువా కప్పి, పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్ కొరకు అలుపెరగని పోరాటం చేసిన రాజకీయ, ప్రజా, దళిత, గిరిజన, ఉద్యోగ, విద్యార్థి సంఘాలకు సంఘాల నాయకులకు మరియు పేద ప్రజలందరికీ ప్రతి ఒక్కరికి పేరు,పేరునా ఏపీ ఎమ్మార్పీఎస్ తరపున శుభాకాంక్షలు



తెలియజేస్తున్నాము.

ఈ కార్యక్రమంలో ఏపీ ఎం.ఎస్.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జెన్నే చిరంజీవి, రాష్ట్ర అధికార ప్రతినిధి మెచ్చిరి జయప్రకాష్, రాయలసీమ జిల్లా అధ్యక్షులు మీనుగ రామాంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి బాల నాగేంద్ర, జిల్లా అధికార ప్రతినిధి లక్ష్మీనారాయణ, జిల్లా యువసేన ప్రధాన కార్యదర్శి రాళ్లపల్లి చంద్రశే-ఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తిరుమల నగర్‌లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ల పంపిణీ విజయవంతం

ఆదోని, ఏప్రిల్ 1 (అనంత ప్రభ )

ఆదోని మండలం మండగిరి ప్రాంతంలోని తిరుమల నగర్‌లో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా జరిగింది.

ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్‌లు అందజేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని, ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాలు చేరేలా నిరంతరం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. పేదల అభ్యున్నతి కోసం టీడీపీ ప్రభుత్వం పలు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు.

"పేదల సేవే పరమోద్దేశం --- టీడీపీ ప్రభుత్వ ధ్యేయం" అని ఆమె తెలిపారు.



ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మురళి, గుడిసె శ్రీరాములు, చంద్రన్న, వడ్డేమాన్ గోపాల్, మాజీ కౌన్సిలర్ మారుతి, రాజశేఖర్, దేవేంద్ర, భరత్, వీరేష్, భాస్కర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## శింగనమల మండల చిన్నజాలలాపురం గ్రామం లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన...టిడిపి నాయకుడు సుధాకర్



శింగనమల, ఏప్రిల్ 1 (అనంత ప్రభ )

శింగనమల మండలం చిన్న జలలాపురం గ్రామంలో లిశింగనమల నియోజకవర్గం గౌరవ ఎమ్మెల్యే శ్రీ బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు చిన్న జలలాపురం గ్రామం లో పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు, మాట్లాడుతూ సుధాకర.కూటమి ప్రభుత్వంలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఒకటో తేదీ పెన్షన్లు పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. సచివాలయం ఉద్యోగస్తులతో టిడిపి నాయకులు కార్యకర్తలు పెన్షన్ లబ్ధిదారుల ఇంటి దగ్గరకు వెళ్లి పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. టిడిపి నాయకులు కార్యకర్తలు పెన్షన్ లబ్ధిదారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## కైరవాడి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణి



ఎమ్మిగనూరు, ఏప్రిల్ 1 (అనంత ప్రభ )

లబ్ధిదారుల ఇంటికే వెళ్లి పెన్షన్ అందజేసిన జిల్లా కలెక్టర్ డా. ఏ. సి

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో భాగంగా కర్నూలు జిల్లా గోనెగండ్ల మండలంలోని కైరవాడి గ్రామంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి గ్రామాన్ని సందర్శించి లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ మొత్తాన్ని స్వయంగా అందజేశారు.

ఈ సందర్భంగా గ్రామంలోని వృద్ధులు, వికలాంగులు, ఇతర లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా పింఛన్‌లు సమయానికి అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

గ్రామస్తులు జిల్లా కలెక్టర్ గ్రామానికి వచ్చి నేరుగా పెన్షన్ అందజేయడంపై ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## చేనేత కుటుంబాలకు ఉచిత విద్యుత్ -- కూటమి ప్రభుత్వ నిర్ణయం

ఆదోని, ఏప్రిల్ 1 (అనంత ప్రభ )

ఏప్రిల్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా లక్షా 4 వేల చేనేత కుటుంబాలకు ప్రయోజనం

రాష్ట్రంలో చేనేత పరిశ్రమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ఇందులో భాగంగా ఏప్రిల్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్షా 4 వేల చేనేత కుటుంబాలకు మేలు కలిగే విధంగా ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకం ద్వారా చేనేత కార్మికులపై ఉన్న ఆర్థిక భారం తగ్గి, వారి జీవనోపాధి మెరుగుపడుతుందని భావిస్తున్నారు.

ఈ నేపథ్యంలో కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ, సీనియర్ నాయకుడు ఉమాపతి, ఆదోని మార్కెట్ యార్డ్ చైర్మన్ జిందే శారద కలిసి చేనేత కార్మికుల కుటుంబాలను స్వయంగా సందర్శించారు. వారి సమస్యలను తెలుసుకుని, కొత్తగా అమలు కానున్న ఉచిత విద్యుత్ పథకం వల్ల కలిగే



ప్రయోజనాలపై వివరాలు తెలుసుకున్నారు.

చేనేత కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని నాయకులు పేర్కొన్నారు. ఉచిత విద్యుత్ పథకం అమలుతో చేనేత కుటుంబాల ఖర్చులు తగ్గి, ఉత్పత్తి పెరగడంతో పాటు వారి ఆర్థిక స్థితి మరింత బలపడుతుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ నిర్ణయం చేనేత కార్మికుల్లో ఆశాభావాన్ని కలిగిస్తోంది

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీలో పాల్గొన్న టిడిపి సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు

ఆదోని, ఏప్రిల్ 1 (అనంత ప్రభ )

ఆదోని టిడిపి ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు సూచనలతో టిడిపి సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో ఆదోని పట్టణంలోని 34వ వార్డు కాజీపుర ప్రాంతంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్‌లు అందజేశారు.

ఈ సందర్భంగా ఉమాపతి నాయుడు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకుని పనిచేస్తోందన్నారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు మరియు అర్హులైన ప్రతి ఒక్కరికీ గౌరవప్రదమైన జీవితం



కల్పించాలనే సంకల్పంతో ఎన్టీఆర్ భరోసా వంటి సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రంగస్వామి నాయుడు, రంగన్న, ఇక్బాల్, డిష్ బాషా, రసూల్, చాంద్ బాషా, హుసేని, అరీఫ్ తదితర వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

